# అనాథలుగా మారుతున్న పిల్లలు..!

# అడ్డొస్తే ఖతమే...?

**- ఇబ్బడి ముబ్బాడిగా పెరిగిపోతున్న అక్రమ సంబంధాలు**

**- తెలుగు రాష్ట్రాలలో రోజురోజుకూ పెరిగిపోతున్న అక్రమ సంబంధాలు.. శారీరక సుఖం కోసం తప్పటడుగులు.. వివాహేతర సంబంధాలతో ఉసురు తీస్తున్నారు..**

**(అమరావతి – లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి)**

నరకానికి ఓ పూలబాట పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కాల్సిందే.. జైలుకు వెళ్లాల్సిందే..పక్కోడి పెళ్లాన్ని చూస్తే పరేషానే.. భార్యలపై, భర్తలపై, పిల్లలపై పట్టింపే ఉండదు భర్తలకన్న వాళ్లదే టార్చర్ ఎక్కువ చీకట్లో చితకొట్టుడు.. ఎవరికీ చెప్పుకోలేని మనోవేదనఇలాంటి కేసులోనే నల్లగొండ కోర్టు సంచలన జడ్జిమెంట్ విహేతర సంబంధాలతో ఎప్పటికైనా మిగిలేది విషాదమే. జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. కుటుంబాలు, పెద్దల సాక్షిగా పెళ్లిచేసుకున్న ఆడమగ వీధిన పడుతున్నారు. అచ్చం ఇలాంటి ఘటనపై ఈ రోజు జడ్జిమెంట్ వచ్చింది. కామంతో కళ్లు మూసుకుపోయిన ఓ 74 ఏండ్ల వృద్ధుడు, 27 ఏండ్ల వయస్సున్న ఓ మహిళ వివాహేతర సంబంధం పెట్టుకున్నారు. వీరు ఏకంతంగా ఉన్న సమయంలో 9 ఏండ్లు ఉన్న ఆ మహిళ కుమారుడు చూశాడని దారుణంగా హతమార్చారు. ఈ కేసులో ఇద్దరు కామాంధులకు జీవితకాల జైలు శిక్షపడింది. కామంతో కళ్లు మూసుకున్నరు.. కన్నూ మిన్నూ ఎరగరు.. వాయివరుసలు లేవు.. ఇలాంటి మాటలైతే నేను చెప్పనుగానీ, ఎన్నో సంచలన కేసులు.. పేపర్లలో చదివినవి నేను రాసినవి, ఆధారంగానే ఈ కథనం. ఇందులో మహిళలను, పురుషులను కానీ కించపరడం నా ఉద్దేశం కాదు.

## శారీరక సుఖమా..? డబ్బునా..?

తమ మత ఆచారాల సాక్షిగా పెళ్లిళ్లు చేసుకున్న భార్యలు, భర్తలు బద్ధ శత్రువులుగా మారిపోతున్నారు. వారి మధ్యలోకి మరో వ్యక్తి వచ్చి చేరుతున్నారు. పచ్చని సంసారాలు.. మాడిపోతున్నాయి. ఎందుకంటే నాలుగు గోడల సాక్షిగా.. తొలిపొద్దు వరకూ మాటల యుద్ధం.. చెప్పుకోలేని గొడవలు.. బూతు పురాణాలు.. సాక్షాత్తు పెళ్లిచేసుకున్న భార్య తల్లితో.. భర్త తమ్ముడితో.. భర్త తండ్రితో.. మేన బావతో.. మేన మరిదితో.. మేన మరదలితో.. పెళ్లికి ముందు స్నేహితురాలితో.. స్నేహితుడితో.. ఎవరితో పరిచయం ఏర్పడినా ఇద్దరు భార్యలు.. ఇద్దరి భర్తల మనోవేదనలతో కూడిన జీవితం. శారీరక సుఖానికిలోనై కొందరు ఇలా దొడ్డిదారులు తొక్కుతుంటే.. డబ్బుకోసం మరికొందరు దిగజారుతున్నారు. ఎందుకంటే ఏదో కొత్తదాని కోసం వెతుకుతున్నారు.. ఏంటిదో అది.. ఇది చదువుతున్న మీ మనసులో.. తప్పకుండా మెదులుతుంది.

## డబ్బా.. శారీరక సుఖమా..?

నేను చెప్పేది అక్షర సత్యమైన మాటలు. వివాహేతర సంబంధం పెట్టుకున్న కొంతమంది మహిళలు పడే టార్చర్ భరించలేనిది. వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళపై తన భర్త చేయిచేసుకుంటే.. కేసులు.. తల్లిదండ్రులకు చెప్పించి పంచాయితీలు పెట్టేవరకూ వెళుతోంది. కానీ, ఆ మహిళ వివాహేతర సంబంధం పెట్టకున్న వ్యక్తితో చెప్పుకోలేని వేధింపులు పడినా ఎవరికీ చెప్పుకోలేదు. భర్తకంటే ఎక్కువ ఆయనగారికే పెళ్లాంగా మారిపోతోంది. ఎవరివైపు చూసినా.. తట్టుకోలేడు.. ఫోన్ వెయిటింగ్ వచ్చినా కష్టమే.. ఎందుకంటే వారి మధ్య అక్రమ ప్రేమ పెన్నా సిమెంట్ కంటే కూడా బలంగా వినిపిస్తుంది. అదే సమయంలో వారి అసలు పేర్లు మారి, ముద్దు పేర్లు వస్తాయి. చిన్నా కన్నా.. మమ్మీ.. బుజ్జీ.. బంగారం.. ఇలా ఏదో సొంతపెళ్లాం మాదిరిగా వారి ప్రవర్తన ఉంటుంది. ఈ సంబంధం ఏడాది నుంచి రెండేళ్లకు మధ్యకు రాగానే.. అతడికి అనుమానం రావడం సహజంగా మారుతుంది. అనుమానం పేరుతో సంబంధిత వ్యక్తులు మహిళలను తీవ్రమైన వేధింపులు... టెర్రరిస్టులు కూడా అలాంటి టార్చర్ చూపించరేమో అని ఓ మహిళ నాతో చెప్పింది. అతడు కొట్టిన దెబ్బలు.. నోటికి చెప్పుకోలేని మాటలు ఎవరికీ చెప్పుకోలేక.. మనోవేదనకు గురై కొంతమంది ఆత్మహత్యలు కూడా చేసుకున్న సందర్భాలున్నాయి. అయితే ఇలాంటి వేధింపులు పోలీస్ స్టేషన్ వరకూ అతితక్కువగా వస్తుంటాయి. అయితే మధ్య దొరికి పెద్దమనుషుల సమక్షంలో ఫైన్ రూపంలో పొలం, లక్షల్లో డబ్బు చెల్లించుకుని కాపురాలు చేసేవారు కూడా లేకపోలేదు.

## వివేకం లేకుంటే విషాదమే

## పట్టుకుని జైలుకు పంపారు.

**ఉదాహరణ –1**

నల్లగొండ జిల్లాలో ఓ వ్యక్తికి ఓ కుటుంబంతో పరిచయం ఏర్పడింది. వారి మధ్య స్నేహం చిగురించింది. ఆ వ్యక్తి ఆ కుటుంబంలోని మహిళతో వివాహేతర సంబంధం ఏర్పడింది. రాత్రి సమయంలో వీరు ఏకంతంగా కలుసుకోవడానికి భర్త ఉండటంతో ప్రతి రోజు అతడికి మత్తమందు కలిపి ఇచ్చి.. వీరు ఏకాంతంగా గడిపే వారు. ఓ రోజు అతడి మెదడు సహకరించక చనిపోయాడు. ఈ వ్యక్తికి ఉన్న ఇద్దరు పిల్లల్నీ వాళ్ల గాలికి వదిలేశారు. ఆ మహిళను ఆమెకు ఉన్న ఇద్దరి పిల్లల్ని తీసుకుని వెళ్లి దూరంగా ఓ ఊరిలో కాపురం పెట్టాడు. ఓ ఆరునెలలు బాగానే ఉన్నా.. తర్వాత సినిమా మొదలైంది... ఈయన పెట్టుకుందే వివాహేతర సంబంధం.. పైగా ఆ మహిళకు సంబంధాలు అంటగట్టి విపరీతమైన టార్చర్ చూపించే వాడు.. చివరి ఆమెకు ఉన్న ఇద్దరి పిల్లలకు విషం ఇచ్చి.. ఈమె కూడా తాగి చనిపోయారు. ఇది అత్యంత విషాదకరమైన వివాహేతర సంబంధం.. ఒక కుటుంబాన్ని చిదిమేసింది. చట్టం ఊరుకోదు కదా.. నిందితుడిని ఊచలు లెక్కపెట్టించింది...

**ఉదాహరణ –2**

నల్లగొండ జిల్లాలో ఓ వ్యాపారిది చిన్నకుటుంబం. చింత లేకుండా బతుకుతున్నారు. అదే ఊరులో పక్క కాలనీలో నివసించే వ్యక్తితో సోషల్ మీడియాలో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. కొన్నేండ్లుగా భర్తకు తెలియకుండా, అనుమానం రాకుండా పనికానించేవారు. ఆయన లేని సమయంలో అతను ఇంటికొచ్చివెళ్లేవాడు. ఓ రోజూ ఇద్దరూ కలిసి జీవించాలని అనుకున్నారు. భర్తను అడ్డు తొలిగించుకోవాలని అనుకుంది ఆ మహిళ. ఓ రోజు రాత్రి దారుణ ఘటన జరిగింది. అతడిని చంపేసి వెళ్లిపోయారు. పథకం ప్రకారం ఆ మహిళనే చేసింది. గుర్తు తెలియని దుండుగులు వచ్చి వ్యాపార లావాదేవీల కోసమే చంపేశారని ఆ మహిళ చెప్పింది. పోలీసులు లోతుగా విచారణ జరిపించి.. నమ్మలేని నిజాలు బయట పడ్డాయి. మహిళే ఈ ఘటనకు సూత్రధారి అని స్పష్టం కావడంతో పోలీసులు జైలుకు పంపారు. పిల్లలు అనాథలుగా మిగిలిపోయారు.

**ఉదాహరణ –3**

నల్లగొండ జిల్లా బుద్దారం గ్రామంలో వివాహేతర సంబంధం ముక్కుపచ్చలారని బాలుడి చావుకు కాణమైంది. అదే కేసు ఈ రోజు నల్లగొండ కోర్టులో ఫైనల్ రాగా, న్యాయమూర్తి ఇద్దరికి జీవితకాలం జైలు శిక్ష విధించారు. ఈ కేసు వివరాలను పరిశీలిస్తే బుద్దారం గ్రామానికి చెందిన 35 ఏండ్ల పాలేటి విజయకు అదే గ్రామానికి చెందిన 74 సంవత్సరాల తోకల వెంకట్ రెడ్డికి వివాహేతర సంబంధ ఏర్పడింది. భర్త వ్యవసాయ కూలిగా పని చేసే వాడు. మధ్యాహ్నం సమయంలో వెంకట్ రెడ్డి, విజయ ఏకంగా ఇంట్లోనే కలుసుకునే వారు. 2020 ఫిబ్రవరి 21వ తేదీన వారు ఏకాంతంగా ఉన్న సమయంలో విజయ చిన్నకుమారుడు 9 ఏండ్ల వయస్సున్న నాగరాజు చూశాడు. తండ్రికి చెప్తానని బెదిరించాడు. దీంతో ఇరువురికి చెమటలు పట్టాయి. ఏం చేయాలో తోచలేదు. భర్తకు తెలిస్తే ఇజ్జతి పోతది అనుకుని, వెంకట్ రెడ్డితో అన్నది. దీంతో 60 ఏండ్లకు పైబడిన వెంకట్ రెడ్డి హీరో లెవల్లో రెచ్చిపోయాడు. ఇద్దరు కలిసి ముక్కుపచ్చలారని నాగరాజును టవల్ తో గొంతుకు ఉరేసి చంపారు. ఏమి ఎరగనట్టే ముసలోడైన హీరో వెంకట్ రెడ్డి ఇంటికి వెళ్లాడు. విజయ దొంగఏడుపు మొదలెట్టింది. సాధారణ మరణంగానే ఆ గ్రామస్థులు అనుకున్నారు. తప్పు చేసిన వాడు ఏదో రకంగా పోలీసులకు దొరకకతప్పదు... ఏదో చిన్న పొరపాటు కూడా చేస్తాడు. అదే పోలీసులకు ఆధారంగా మారుతుంది. అదే విధంగా బాలుడు నాగరాజు మృతదేహంపై విజయ పడిపడి ఏడుస్తుండటంతో, మృతదేహంపై ఉన్న షర్ట్ మెడ నుంచి కొంచెం కిందకు జరిగింది. మెడపై టవల్ తో ఉరివేసిన మచ్చ కనిపించింది. వెంటనే అప్పటి నల్లగొండ రూరల్ ఎస్ఐ, ఇప్పటి సీఐ రాజశేఖర్ రెడ్డి హుటాహుటినా బుద్దారం గ్రామానికి చేరుకుని వివరాలు సేకరించారు. బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం చేపించారు. దీంతో విజయ వెంకట్ రెడ్డి బాగోతం బట్టబయలుచేశారు. నిందితులను విచారించగా నిజాలను ఒప్పుకున్నారు. ఆ సమయంలో ఇరువులు రిమాండ్ కు వెళ్లి వచ్చారు. 24-01-2024న నల్లగొండ కోర్టులో విచారణకు వచ్చింది. సాక్షుల వివరాలను తీసుకున్న న్యాయమూర్తి వయసుతో సంబంధం లేకుండా వివాహేతర సంబంధం పెట్టుకుని, బాలుడిని హతమార్చిన కేసులో జీవిత ఖైదు విధించారు. కేసును త్వరితగతిన ఛేదించిన సీఐ ఎస్. కే..మహబూబ్ బాషా, అప్పటి ఎస్ఐ (సీఐ) రాజశేఖర్ రెడ్డి, ప్రస్తుతం కోర్టులో సాక్షులను హాజరు పరిచిన సీఐ పీ. ఎన్. డి ప్రసాద్, ఎస్ఐ భాస్కర్ రెడ్డి, పిడిజే కోర్ట్ %ఞ%- నందంపల్లి శ్రీనివాస్, కోర్ట్ కానిస్టేబుల్ సుమన్, సురేశ్, పోలీస్ స్టేషన్ సిబ్బందిని నల్గొండ జిల్లా ఎస్పీ చందన దీప్తి అభినందించారు. ప్రతి కేసులో దోషులకు శిక్ష పడేలా చేయాలని ఆమె సూచించారు.

# దైవాన్ని స్వార్థం కోసం వాడుకునే నైజం చంద్రబాబుదే



**గుంటూరు నవంబర్ 10( లక్ష్యం న్యూస్)**

దేవుళ్లను తన రాజకీయ స్వార్థం కోసం వాడుకునే అనైతిక నైజం చంద్రబాబుదేనని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. సోమవారం జిల్లా కోర్టు వద్ద న్యాయవాదులతో కలిసివైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు. వైసీపీ నగర ఇంచార్జ్ నూర్ ఫాతిమాతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో రాంబాబు మాట్లాడారు. ఇటీవల తాను తిరుపతి వెంగమాంబ మండపంలో అన్న ప్రసాదం స్వీకరించి, అది బాగా రుచిగా ఉన్నట్టు చేసిన వ్యాఖ్యలను, తెలుగుదేశం పార్టీ వక్రీకరించడం దుర్మార్గం అన్నారు. టీడీపీ చైర్మన్ ఆధ్వర్యంలో భోజనం బాగుందంటూతన వ్యాఖ్యలకు అర్థం వచ్చేలా, పోస్టింగులు పెట్టడం సిగ్గుచేటు అన్నారు. ఆ అన్నదాన కార్యక్రమం 1985 నుండి కొనసాగుతుందని, అయితే తొలిసారిగా మాత్రమే నేను అక్కడ, భోజనం తిన్నానని, అది రుచిగా ఉందని మాత్రమే చెప్పానని అన్నారు. అంతే తప్ప టిటిడి చైర్మన్, కుటమి ప్రభుత్వము మంచి భోజనం పెడుతుందంటూ తాను కితాబు ఇవ్వలేదని అంబటి అన్నారు. ఈపుటికైనా స్వార్థ రాజకీయాలు మానుకోవాలన్నారు. దేవుళ్ళను రాజకీయాల్లో వాడుకుని వదిలేసే నైజం చంద్రబాబుదేనన్నారు. ఆ పాపానికి ఫలితంగానే, గతంలో అలిపిరి వద్ద బాంబు దాడికి గురై దైవ ప్రాప్తితో కొంతమేర ప్రాణాలు నుండి బయటపడ్డారని గుర్తు చేశారు. ఈ పుటికైనా స్వార్థ రాజకీయాల కోసం దేవుళ్లను వినియోగించుకోవద్దని రాంబాబుఅన్నారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో, ఏపీలోజగన్ మాదిరిగా ఒక్క ఛాన్స్ ఎవరికీ ఇవ్వవద్దని, ఎన్డీఏ కూటమి నేత నితీష్ కుమార్ ని గెలిపించాలంటూ లోకేష్ చేసిన వ్యాఖ్యలపై అంబటి స్పందించారు. లోకేష్ కు నిద్రలో కూడా జగనే కలలోకి వస్తున్నారని, దానికి కారణం ,జగన్కు పెరుగుతున్న ఆదరణ, ప్రభావం మాత్రమేనని అంబటి రాంబాబు హస్యోక్తంగా మాట్లాడారు. ఇప్పటికైనా స్వార్థ రాజకీయాల కోసం పాకులాడవద్దని టిడిపి నేతలకు రాంబాబు హెచ్చరికలు పంపారు

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 3 ఫిర్యాదులు: తాసిల్దార్ కిరణ్ కుమార్

## నిరుపేదలు ఇంటి స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలి: తాసిల్దార్ పిలుపు



**మాచర్ల రూరల్: (లక్ష్యం న్యూస్)** : పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మూడు ఫిర్యాదులు అందినట్లు తాసిల్దార్ కిరణ్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదు చేస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అందిన ఫిర్యాదులు: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన మూడు దరఖాస్తులలో, ప్రధానంగా గృహ నిర్మాణం కోసం రెండు దరఖాస్తులు, పట్టాదారు పాస్ బుక్ కొరకు ఒక దరఖాస్తు అందినట్లు తాసిల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు.ఇంటి స్థలం కోసం దరఖాస్తు...స్థలం లేని నిరుపేదలు ఎవరైనా ఉంటే, వారు ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకోవాలని తాసిల్దార్ కిరణ్ కుమార్ ఆయన సూచించారు.ప్రభుత్వ భూమిలో ఇల్లు కట్టుకున్న వారికి: ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మించుకుని నివసిస్తున్నవారు కూడా పట్టా కోసం దరఖాస్తు చేసుకుంటే, వారికి ఇంటి పట్టా ఇవ్వడం జరుగుతుందని తాసిల్దార్ కిరణ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అనిల్ కుమార్, వీఆర్వో భాస్కర్, అంజిలతో పాటు నలుగురు వీఆర్వోలు పాల్గొన్నారు

# మత్తుమందులు విక్రయిస్తున్న కారంపూడి బిజెపి నేత అరెస్టు

## - బిజెపి నేతను అదుపులోకి తీసుకున్న తెలంగాణ పోలీసులు

**నవంబర్ 10, కారంపూడి ,(లక్ష్యం న్యూస్)**

కారంపూడి పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర మెడికల్ స్టోర్ వ్యాపారి, బిజెపి నేత పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి హనుమంతరావు మత్తు మందు బిల్లలు తెలంగాణ వ్యక్తులకు సరఫరా చేస్తున్నారని తెలంగాణ పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. తమ కుమారుడైన శెట్టి జయ రామచంద్ర ప్రసాద్ పరారీలో ఉన్నట్లు తెలంగాణ పోలీసులు తెలిపారు. తమ కుమారుడు ఆచూకీ కోసం తెలంగాణ పోలీసులు ప్రత్యేకంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. తెలంగాణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు..మిర్యాలగూడ పట్టణానికి చెందిన మచ్చ నవీన్, నక్క మహేష్ అనే ఇద్దరు వ్యక్తులు గత కొద్ది కాలంగా పల్నాడు జిల్లా, కారంపూడి మండలం లోని స్థానిక పట్టణానికి చెందిన శెట్టి హనుమంతరావు మెడికల్ స్టోర్ లో స్పాస్మో ప్రోక్సివాన్ ప్లస్ మత్తుమందు బిల్లలు కొని తెలంగాణలో యువతకు సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. సాధారణ తనిఖీల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని ఈదులగూడెం కూడలిలో పోలీసులు తనిఖీలు చేస్తున్నంగా వారి వద్ద మత్తుమందు బిల్లలను పోలీసులు గమనించి, వారి వద్ద నుండి స్వాధీనం చేసుకొని ఎక్కడ నుంచి తీసుకొస్తున్నారు ప్రశ్నించగా.. పల్నాడు జిల్లా కారంపూడి కి చెందిన శెట్టి హనుమంతరావు, తమ కుమారుడు జయ రామచంద్ర ప్రసాద్ వద్ద నుండి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.పట్టుబడిన వారి వాగ్మూలం ప్రకారం ..శెట్టి హనుమంతరావును అదుపులోకి తీసుకొగా.. తమ కుమారుడు పరారైనట్లు తెలంగాణ పోలీసులు తెలిపారు.



# ఊరెక్కడికైనా వెళ్తే.. మీ ఇంటిని కాపాడే లాక్ హౌస్ మానిటరింగ్

## - మీ భద్రతే మా బాధ్యత - మంగళగిరి గ్రామీణ పోలీసులు

## - మీ ఇంటి భద్రత మా చేతుల్లో" ు ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ స్పష్టం

**మంగళగిరి నవంబర్ 10 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న చోరీలు, ద్విచక్ర వాహనాల దొంగతనాలు ప్రజల్లో భయాందోళనలను కలిగిస్తున్న నేపథ్యంలో, ప్రజల భద్రతను కాపాడేందుకు మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా ఎస్.హెచ్.ఓ., ఎస్.ఐ. చిరుమామిళ్ల వెంకట్ మీడియాతో మాట్లాడుతూ, ప్రజల ఆస్తి, ప్రాణ భద్రతే తమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.ప్రజలు ఊరికి వెళ్లే సందర్భంలో లేదా ఇల్లు ఖాళీగా ఉంచే పరిస్థితుల్లో ముందస్తు జాగ్రత్తగా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. "డయల్ 100కు గాని లేదా పోలీస్ స్టేషన్‌కు నేరుగా సంప్రదించినట్లయితే, మేము ఎల్.హెచ్.ఎమ్.ఎస్. (లాక్ హౌస్ మానిటరింగ్ సిస్టం) అమర్చుతాము. ఇది పూర్తిగా ఉచిత సేవ. ఈ సిస్టం ద్వారా ఇల్లు 24 గంటలు నిఘా కింద ఉంటుంది" అని వివరించారు.ఈ మానిటరింగ్ వ్యవస్థ గౌరవ డీజీపీ, జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో నడుస్తుందని, ప్రజలు ధైర్యంగా ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ తెలిపారు. చోరీలను అరికట్టడం కోసం ప్రజల సహకారం అత్యంత అవసరమని ఆయన సూచించారు.ద్విచక్ర వాహనాల దొంగతనాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో, వాహన యజమానులు తప్పనిసరిగా వాహనాలను ఇంటి ఆవరణలో లేదా సురక్షిత ప్రదేశాల్లోనే పార్క్ చేయాలని విజ్ఞప్తి చేశారు. రోడ్ల పక్కన వాహనాలను ఉంచడం, తాళాలు వేయకపోవడం వంటి నిర్లక్ష్యంతో దొంగలకు అవకాశం కల్పిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కొన్ని సందర్భాల్లో తాళాలు వేయని వాహనాలను గుర్తించి యజమానులను పిలిపించి తాళాలు అందజేసినట్లు తెలిపారు.అదే విధంగా, మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దని సూచించారు.



"మైనర్లను ప్రోత్సహించే తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాము" అని హెచ్చరించారు. గతంలో కొన్ని మైనర్‌లను గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఆయన వివరించారు.ప్రజల సహకారం లేకుండా నేరాలను అరికట్టడం కష్టమని, ప్రతి పౌరుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. "మీ భద్రతే మా బాధ్యత" అనే నినాదంతో మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజల సేవలో సిద్ధంగా ఉన్నారని ఎస్.ఐ. చిరుమామిళ్ల వెంకట్ తెలిపారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ

# పాపానికి ఒడికట్ట వద్దు



**గుంటూరు నవంబర్ 10( లక్ష్యం న్యూస్)**

ఇప్పటికైనా తెలుగుదేశం ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలల్ల ప్రైవేటీకరణను, విరమించుకోవాలని వైసిపి నేత, మాజీమంత్రి అంబటి రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కోర్టు ప్రధాన ద్వారం వద్ద, వైయస్సార్ కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాదులతో కలిసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ నగర ఇంచార్జ్ నూర్ ఫాతిమా, లీగల్ సేల్ చైర్మన్ వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురి చేత సంతకాల సేకరణ కార్యక్రమాన్ని రాంబాబు సాగించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగ వ్యవస్థలను ప్రైవేటుపరం చేయడం వెనుక కుట్ర దాగి ఉందన్నారు. కోటమి ప్రభుత్వ కుట్రను ప్రజలంతా గుర్తించాలన్నారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణతో బడుగు బలహీన వర్గాలు, వెనుకబడిన వర్గాలు కు, వైద్య సీట్లు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. ప్రైవేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరించేందుకే ,ఈ కొట్రకు తెర తీశారని అన్నార. దీని వెనుక కుటమినేతల హస్తం ఉందని ఆరోపించారు. ప్రైవేటీకరణ విధానాలను విరమించుకునే వరకు వైయస్సార్సీపి విశ్రమించదని అంబటి రాంబాబు హెచ్చరించారు. కోటి సంతకాలు పూర్తయిన వెంటనే గవర్నర్కు నివేదిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన సాగిస్తామని రాంబాబు ప్రకటించారు.

## పురపాలక సంఘ కార్యాలయంలో

# చార్లెస్ ఫిలిప్ బ్రోన్ వేడుకలు

?

**చిలకలూరిపేటనవంబర్ 10లక్ష్యం న్యూస్**



పురపాలక సంఘం కార్యాలయంలో చార్లెస్ ఫిలిప్ బ్రోన్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రఫాని ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చార్లెస్ ఫిలిప్ బ్రోన్ జయంతి ని అధికారకంగా నిర్వహి%శీ%చాలని ఆదేశాలు ఇవ్వడం తో చిలకలూరిపేట పురపాలక సంఘ కార్యాలయంలో జరిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రఫాని మాట్లాడుతూ రచనల ని ఆంగ్లం లో నుంచి తెలుగులో కి రచించిన కథల ద్వారా నేటి యువత అనేక పుస్తకాలు చదవడం ప్రారంభించారని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, డి ఇ రహిమ్, మున్సిపల్ సిబ్బంది, పలు వార్డుల కౌన్సిలర్ లు పాల్గొన్నారు

# గురువారం పోతవరం అబ్దుల్లా బాషా బాబా ఉరుసు

**చిలకలూరిపేటనవంబర్ 10లక్ష్యం న్యూస్**

మండలం లోని పోతవరం గ్రామంలో వేంచేసి ఉన్న మౌలానా మౌల్వీ మహమ్మద్ అబ్దుల్లా భాష బాబా 74 వఉరుసు నవంబర్ 13 వ తేదీ గురువారం అత్యంత వైభవంగా జరగనుంది. 14 వ తేదీ శుక్రవారం దీపరాధనలు జరుగును.

**ఉరుసు రోజు అన్నదానం**

ఉరుసు రోజు 13 వ తేదీ గురువారం రాత్రి 7 లకు అబ్దుల్లా బాజిబాబా ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ (జర్నలిస్ట్ మస్తాన్ వలి) ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం జరుగును. అన్న దాన కార్యక్రమాన్ని చిలకలూరిపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, వెంకట కుమారి లు ప్రారంభించనున్నారు.

మౌలానా మౌల్వీ మొహమ్మద్ అబ్దుల్లా భాష బాబా జీవిత చరిత్ర

అబ్దుల్లా భాష జన్మస్థలం, బాల్యం, చదువు..మౌలానా మౌల్వీ మహమ్మద్ అబ్దుల్లా భాష తమిళనాడు రాష్ట్రం ఉత్తర ఆర్కాట్ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన రాయవేలూరులో జన్మించారు. వీరి తల్లిదండ్రులు ఈయనకు మహమ్మద్ అబ్దుల్లా భాషగా నామకరణం చేశారు. వీరు ఉర్దూ భాషతో పాటు తెలుగు భాష కూడా నేర్చుకున్నారు. బాకీయా తుష్ సలాక్ అను పేరుగల కాలేజీలో చేరి పండిట్ కోర్సును పూర్తి చేసి మౌల్వీ పట్టాను పొందారు. మారిఫత్ నయాగజల్ అను పేరు గల పుస్తకమును వ్రాసి వీరు ఉర్దూ కవుల వద్ద ఖాదరిష్య జలియా అను బిరుదును పొందిరి. అబ్దుల్లా భాషకు 40 ఏళ్ల వయస్సు వచ్చిన తర్వాత వారి మనసులో స్వాతంత్ర భావజాలం నాటుకొని జాతీయ నాయకుల ఉపన్యాసాలు విని, వారు ఒకసారి అబ్దుల్ కలాం ఆజాద్ వెంట వెళ్లి కాంగ్రెస్ మహాసభలో ఉపన్యసించారు. అనంతరం జాతీయ నాయకులతో కలిసి అనేక మార్లు సత్యాగ్రహంలో పాల్గొని



జైలులో సైతం బంధించబడ్డారు.

**మహమ్మద్ అబ్దుల్లా భాష పోతవరం వచ్చిన విధానం..**

పల్నాడు జిల్లా నర్సారావుపేట తాలూకా పోతవరం గ్రామంలో నివసిస్తున్న అనేక మంది నరసరావుపేట వెళ్ళినప్పుడు మహమ్మద్ అబ్దుల్లా భాషను చూసి పోతవరం గ్రామస్తులకు విద్య ఆధ్యాత్మిక భావం లేదని తమ పిల్లలకు విద్యాబుద్ధులు, ఆధ్యాత్మిక నేర్పించాలని కోరి ఆయనను గ్రామానికి ఆహ్వానించారు. పోతవరం గ్రామంలో వారి పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి మసీదును నిర్మించి నమాజ్ చేయిస్తూ ఉండేవారు. అలానే గ్రామస్తులు ఆయనకు ఇప్పుడు దర్గా ఉన్న స్థలంలో ఇల్లును నిర్మించి ఇచ్చారు.

**అబ్దుల్లా భాష వైద్యం చేసే విధానం...**

అబ్దుల్లా భాష వనమూలికలతో తయారుచేయబడిన మాత్రలు ఇచ్చి జబ్బులు నయం చేసేవారు. రోగుల వద్ద నుండి నయాపైసా తీసుకునేవారు కాదు. ఆయన ప్రతిష్ట నానాటికీ పెరుగుతూ ఉండేది. కుల మత భేదం లేకుండా అందరికీ వైద్యం చేసేవారు. అలానే భూతవైద్యం కూడా చేసి వారిని బాధల నుంచి విముక్తులను చేసేవారు.

**అబ్దుల్లా భాషా మహిమలు..**

అబ్దుల్లా భాష వద్ద ఎంతో మంది శిష్యులు చేరి ఆయన వద్ద శిష్యరికం చేస్తూ ఉండేవారు. ఒకరోజు అబ్దుల్లా భాషతో వారి శిష్యులు తమ యొక్క మహిమలను చూపించమని కోరారు. అప్పుడు అబ్దుల్లా భాష వారి శిష్యులను వెంటబెట్టుకొని ఊరి వెలుపల ఉన్న ఓగేరు వాగు వద్దకు తీసుకుపోయారు. అక్కడ నుంచి కొంత ఇసుక తీసుకుని మంత్రించి చల్లారు.. అప్పుడు గర్జించే సింహాలు పెద్ద పులులు వికట్ట హాసం చేస్తూ వారి వైపు వచ్చాయి. అంతట భయకంపితులైన శిష్యులు గురువుని శరణు కోరగా ఇసుక మంత్రించి చల్లగా అవి అదృశ్యమైపోయాయి.

**అబ్దుల్లా భాష పరదా అగుట..**

అబ్దుల్లా భాష వారి శిష్యుల వద్ద తాను 1953వ సంవత్సరంలో రబ్బీ లవల్ మాసంలో శనివారం పగలు 2:00కు తుదిశ్వాస విడిచెదనని చెప్పారు. సరిగ్గా అదే సమయంలో వారు తుదిశ్వాస విడిచారు. 40 రోజుల అనంతరం ఆయన సమాధిపై బండ తొలగించి చూడగా దేహం చెక్కుచెదరక సుగంధద్రవ్యాల వాసనతో అందర్నీ ఆశ్చర్య పరిచింది.

**అబ్దుల్లా భాష బాబాకు దర్గా కట్టిన విధానం...**

అబ్దుల్లా భాష బాబాకు ఆయన శిష్యులు కొంతమంది కలిసి ఆయనకు దర్గాను ఏర్పాటు చేసి, విద్యుత్ దీపాలతో అలంకరించారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఉర్దూ నెల ప్రకారం 1953 నుండి క్రమం తప్పకుండా వారి వారసులు గంధమహోత్సవంను చేస్తూ ఉన్నారు.

ఆయన యొక్క దర్గా వద్దకు ప్రతి శుక్రవారం, ఆదివారం భక్తులు చేరుకొని వారి మొక్కులు తీరుస్తూ ఉండేవారు. కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా వారి కోరికలు బాబా తీరుస్తున్నారు. కోర్కెలు తీరిన అనంతరం వివిధ జిల్లాల నుండి ఆయన భక్తులు దర్గాకు విచ్చేస్తుంటారు.

# మాచర్ల నుంచి పంచరామాలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు





**మాచర్ల రూరల్ : లక్ష్యం న్యూస్**

పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని, భక్తుల సౌకర్యార్థం మాచర్ల ఆర్టీసీ డిపో నుంచి పంచరామ పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్ సర్వీసులను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ (డీఎం) బత్తుల వీరస్వామి తెలిపారు.ఆదివారం సాయంత్రం, మాచర్ల ఆర్టీసీ డిపో వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పంచరామాల బస్సు సర్వీసును అసిస్టెంట్ మేనేజర్ ఎజరయ్య ప్రారంభించారు. ప్రయాణ వివరాలు:ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పంచరామ క్షేత్రాలైన అమరారామం (అమరావతి), సోమారామం (భీమవరం), క్షీరారామం (పాలకొల్లు), ద్రాక్షారామం (ద్రాక్షారామం), కుమారారామం (సామర్లకోట) లను దర్శించుకునేందుకు ఈ సర్వీసుఉపయోగపడుతుందన్నారు.బస్సు ప్రతి ఆదివారం సాయంత్రం మాచర్ల నుంచి బయలుదేరి వెళుతుందని తెలిపారు.సోమవారం భక్తులు స్వామివారిని దర్శించుకుని, తిరిగి మంగళవారం ఉదయానికి మాచర్లకు చేరుకుంటారని వివరించారు. ఈ ప్రత్యేక బస్ సర్వీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎన్ఎంయూ సెక్రటరీ సోమయ్య, ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ ఎంయూకే చారి, సుధాకర్, బ్రహ్మం, చెన్న వెంకటనాథ్, శ్రీనివాసరావు, నరహరి, వీరారెడ్డి తదితర ప్రముఖులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## పసి బాలుడి వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

# -ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి



**బాపట్ల నవంబర్10(లక్ష్యంన్యూస్)**

పసి బాలుడి వైద్య ఖర్చులకోసం స్నేహితుల సహాయ సహకారాలతో బాలుడికి ఆర్థిక సహాయం అందజేశామని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి అన్నారు. బాపట్ల పట్టణం వెంగల్ విహార్ కు చెందిన ఆనంద్ దంపతులకు నాలుగు రోజులు కిందట బాబు జన్మించాడు. శ్వాసకోస సమస్యతో వైద్యశాలలో మెరుగైన చికిత్స అందించడం కోసం సుమారు 8 లక్షల ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు అన్నారు. ఈ సందర్భంగా బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ బాలుడి ఆరోగ్య సమస్యని తెలుసుకున్న ఆర్గనైజేషన్ సభ్యులు తమ దృష్టికి తీసుకురావడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా ఆర్థిక సహాయం బాలుడి కుటుంబ సభ్యులకు అందించామన్నారు. జన్మించిన మూడు రోజులకే శ్వాసకోస సమస్యతో ఇబ్బంది పడుతూ మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న పసి బాలుడికి తాము అందించిన సహాయం చిన్నదేనని మరికొందరు ధాతలు ముందుకు వచ్చి బాలుడు వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కోశాధికారి జోగి సువర్ణ రాజు, భీమా కోటేశ్వరరావు, యశం రాజా రమేష్, బొగ్గవరపు శివ,కరీం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంతృప్తి స్థాయి  మెరుగుపడాలి



**గుంటూరు, నవంబరు 10 (లక్ష్యం న్యూస్)**

జిల్లాలో ప్రజలు నుంచి వివిధ శాఖలకు అందించిన ఫిర్యాదు అర్జీలను దరఖాస్తుదారుల సంతృప్తి స్థాయిని మెరుగుపరిచేలాపరిష్కరించేందుకుచర్యలుతీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి , డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మి కుమారి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి 261 అర్జీలు ప్రజలు అందించగా, వీటిని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు అందించిన అర్జీలను క్షేత్రస్థాయిలో సక్రమంగా విచారించి పరిష్కరించాలని తెలిపారు.దరఖాస్తుదారులకు నిర్దేశిత మార్గదర్శకాలను పాటిస్తూ కచ్చితంగా ఎండార్స్ మెంట్ ఇవ్వాలని తెలిపారు. అధికారులు ముఖ్యమైన అంశాలకు సంబంధించి జాబితాను తయారు చేసుకోవాలని పై అధికారులు అడిగినప్పుడు వెంటనే స్పందించేలాగా ఉండాలన్నారు. పెండింగ్ లో వున్న సి.ఎం.ఓ. గ్రీవెన్స్ ను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడి డీఆర్ డీఏ విజయలక్ష్మి , జిల్లా విద్యాశాఖాధికారి రేణుక , పశుసంవర్ధక శాఖ జె డి ఏ సత్యనారాయణ, జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి, లీడ్ బ్యాంకు మేనేజర్ మహిపాల్ రెడ్డి, ఏడి మైక్రోఇరిగేషన్ వజ్రశ్రీ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ చక్రవర్తి, కలక్టరేట్ ఎఒ పూర్ణ చంద్రరావు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సుపరింటెండెంట్ మల్లేశ్వరి , తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ .



**గుంటూరు నవంబర్ 10లక్ష్యం న్యూస్**

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదులుస్వీకరించారు. ఏఎస్పి,డీఎస్పీలతో తో పాటు పలువురు ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించార. స్వయంగా బాధితుల గోడును ఆలకించారు .ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులను ఆదేశించారు. బాధితులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు తమ తమ సమస్యలను పోలీసు ఉన్నతాధికారులకు విన్నవించారు. అనంతరం మీడియాకు వివరించారు. గోరంట్ల మినిస్ట్రీస్ ప్రాంతానికి చెందిన మేరీ గ్రేస్ అనే మహిళ ఎస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించారు . తాను నగదు అవసరమై ముత్తూట్ ఫైనాన్స్ లో బంగారం తాకట్టు పెట్టి డబ్బు తీసుకునేందుకు ప్రయత్నించానన్నారు. అయితే తన కుమారుడి మిత్రుడు విజయ్ సందీప్ ముత్తూట్ ఫైనాన్స్లో వడ్డీ ఎక్కువగా ఉంటుందని, తాను తక్కువ వడ్డీకే ఇప్పిస్తానని ఆ డబ్బును సమకూర్చాడన్నారు. అయితే తిరిగి డబ్బు చెల్లిస్తూతన నగలు తీసుకునేందుకు ప్రయత్నించగా ,తన పేరు మీద రసీదులు పొందాడని, ఇదేమని ప్రశ్నిస్తే దిక్కునచోట చెప్పుకో అన్నాడని వాపోయింది. నల్లపాడు పోలీస్ స్టేషన్ కి వెళ్ళినప్పుడు, వారి సమక్షంలో నెలరోజుల్లో బంగారు ఆభరణాలు ఇస్తానని చెప్పి, ఈప్పటి వరకు ఇవ్వలేదు అన్నారు. తనకు మినిస్టర్లు తెలిసినవి, ఎమ్మెల్యేలు తెలుసునని బెదిరిస్తున్నాడని మేరీ గ్రేస్ వాపోయింది. ఎస్పీ జోక్యం చేసుకొని న్యాయం చేయాలని అభ్యర్థించింది. అలాగే ప్రత్తిపాడు కు చెందిన నాగేశ్వరి అనే మహిళ తన ఇరువురు



పిల్లలతో ఎస్పీనీ ఆశ్రయించింది.తన అత్తమామలు ,భర్త తన బావ వేధింపులు చేస్తే కేసు పెట్టానని, కేసు ఉపసంహరించుకోవాలని బెదిరిస్తున్నారని ఆరోపించింది. తనకు రావాల్సిన ఆస్తిలో భాగాలు, ఇతర పత్రాలు అందించాలనిఎస్పీని కోరింది. అలాగే హైదరాబాద్కు చెందిన మహమ్మద్ మజార్, అతని మిత్రుడు తనపై రవిచంద్ర, వరప్రసాద్ అనే వ్యక్తులు కిడ్నాప్ చేసి హింసించారని ,తమ కారులు అద్దెకి తీసుకొని మోసగించారని ఎస్.పి కి ఫిర్యాదు చేశారు.

# ‘అంజలి ఫిజియోథెరపీ కేర్ సెంటర్’ ప్రారంభం

## ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ షేక్. రఫ్వాని



**చిలకలూరిపేటనవంబర్ 10లక్ష్యం న్యూస్**

పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా, పట్టణంలో నూతనంగా ‘అంజలి ఫిజియోథెరపీ కేర్ సెంటర్’ ప్రారంభమైంది. చైత్ర సెంటర్ రోడ్డులోని వినాయకుడి గుడి పక్కన ఏర్పాటు చేసిన ఈ కేర్ సెంటర్‌ను మున్సిపల్ చైర్మన్ షేక్. రఫ్వాని ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్. రఫ్వాని మాట్లాడుతూపట్టణంలో ఇలాంటి అత్యాధునిక ఫిజియోథెరపీ కేంద్రాలు ఏర్పాటు కావడం ఎంతో శుభపరిణామమని తెలిపారు. ఆధునిక జీవనశైలిలో ఫిజియోథెరపీ అవసరం పెరుగుతోందని, ముఖ్యంగా కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి, నరాలు, కండరాల సమస్యలతో బాధపడే వారికి ఈ కేంద్రం ద్వారా మెరుగైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కేర్ సెంటర్ నిర్వాహకులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు కౌన్సిలర్లు, వైద్యులు, ఫిజియోథెరపీ సెంటర్ సిబ్బంది మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా

## ముక్కపాటినరసింహారావునుప్రమాణస్వీకారంచేపించినతంగిరాల సౌమ్య





కంచికచర్ల మండలం వేములపల్లిలో సోమవారం నాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా ముక్కపాటి నరసింహారావు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో సహకార సంఘాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. రైతులకు అందుబాటులో ఉండే విధంగా, సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు నూతన చైర్మన్ నరసింహారావు కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు.కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం కూడా నూతన బృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యవసాయ రంగ అభివృద్ధికి బ్యాంకు తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, రైతు నాయకులు, స్థానిక రైతులు, సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# నందిగామ లో పబ్లిక్ గ్రీవాన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్)



నందిగామ, నవంబర్ 10లక్ష్యం న్యూస్:

ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన పీజీఆర్ఎస్ (పబ్లిక్ గ్రీవాన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమాన్ని నందిగామ ఆర్డీవో శ్రీ కె. బాలకృష్ణ ఆధ్వర్యంలో నందిగామలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 10లి వినతులు/ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. శాఖల వారీగా అందిన వినతుల వివరాలు:రెవెన్యూ శాఖ %– 5 సర్వే విభాగం – 1 ఎక్సైజ్ – 1 అగ్రికల్చర్ 1 ఎలక్ట్రిసిటీ – 2 ఆర్డీవో మాట్లాడుతూ, “ప్రతి ఫిర్యాదును పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు వాస్తవస్థితి మేరకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలి అని తెలియజేశారు.

# ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ను మర్యాదపూర్వం కలిసిన నందిగామ ఎస్సై - 2 బి. మోహన్ రావు



యన్టీఆర్ జిల్ల ప్రభుత్వ విప్, నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో సోమవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా నందిగామ ఎస్సై – 2 గా బాధ్యతలు స్వీకరించిన బి. మోహన్ రావు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం 11-11-2025

## ఐక్యతకు ప్రతీక వనసమారాధన: మాల మహానాడు

### – అనుపులో మాలల వనసమారాధన – మాల పెద్దలకు ఘన సన్మానం

### – వనసమారాధనకు హాజరైన విజయపురిసౌత్, మాచర్ల మాల సంఘీయులు

**మాచర్ల రూరల్ ( లక్ష్యం న్యూస్)**

: జాతి ఐక్యతకు ప్రతీక వన సమారాధనని మాల మహానాడు మాచర్ల నియోజకవర్గ ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు చింతమళ్ళ శ్రీనివాసరావు అన్నారు. అనుపులో మాలల వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వన సమారాధనకు మాచర్ల, విజయపురిసౌత్ కు చెందిన పలువురు మాల సంఘీయులు భారీగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ...రాష్ట్రంలో అత్యధిక ఓట్ బ్యాంకు కలిగిన మాలలు ఎస్సీ వర్గీకరణ వల్ల తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలోని మాలలందరూ ఒకే త్రాటి పైకి రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాగంగా స్థానిక మాల మహానాడు అధ్యక్షులు చింతమళ్ళ యాకోబు, రవికుమార్, నారాయణ, పట్టణ అధ్యక్షులు దొడ్డ చందులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి విజయ్, వైస్ ప్రెసిడెంట్ చింతమళ్ల చెన్నకేశవరావు, జూపల్లి శ్రీను, వేముల కొండ, రుద్రపాటి ధనుంజయ్, గొర్రెముచ్చు ఆంజనేయులు, దార్ల రంజిత్, కలుకూరి నాగేంద్రబాబు, దార్ల వేణు, అశోక్ తో పాటు పలువురు మాల సంఘీయులు పాల్గొన్నారు

## బ్లాక్ మెయిల్ పాల్పడేవారిని అరికట్టాలి:-ప్రత్తిపాటి



**బాపట్ల రూరల్ నవంబర్ 10(లక్ష్యం న్యూస్):**

ప్రభుత్వ రంగ సంస్థల్లో, సహ చట్టం, హ్యూమన్ రైట్స్ ద్వారా అవినీతికి పాల్పడే వారిని అరికట్టాలని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం బాపట్ల ఎన్ జి ఓ కార్యాలయంలో ఎఫ్ ఆర్టీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు మద్దిబోయిన అమృతరాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాటి చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి విచ్చల విడిగా పెరిగిపోయిందని, పేదల సమస్యలు పరిష్కారం కావటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు, ఆర్టీఐ, హ్యూమన్ రైట్స్ కార్యకర్తలు బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ప్రజలు తమ దృష్టికి తీసుకు వచ్చారని, అలాంటి వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా మని చెప్పారు. త్వరలో బాపట్ల జిల్లా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర కార్యదర్శి శేఖర్ బాబు తెలిపారు.పలు సమస్యల పరిష్కారానికి ఎఫ్ ఆర్టీఐ ఉన్నత అధికారులతో చర్చించి పరిష్కారం అయ్యేలా చూస్తుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవరకొండ రాము తెలిపారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.బ్రహ్మారెడ్డి,సలీం, బడుగు కిషోర్, మాజీ కౌన్సిలర్ యెషయా తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మసోత్సవముల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

### – నవంబర్ 21 నుంచి డిసెంబర్ 19 వరకు అమ్మవారి మార్గశిర మసోత్సవములు





**మధురవాడ లక్ష్యం న్యూస్ నవంబర్ 10**

శివాజీ పాలెం క్యాంప్ కార్యాలయంలో ఈనెల 21వ తేదీ నుంచి వచ్చే నెల 19వ తేదీ వరకు బురుజుపేట లో జరగబోయే శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవముల పోస్టర్ ను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా మొదటి గురువారం నవంబర్ 27 న, రెండవ గురువారం డిసెంబర్ 4 న, మూడవ గురువారం డిసెంబర్ 11న, నాల్గవ గురువారం డిసెంబర్ 18న మరియు రథయాత్ర డిసెంబర్ 13వ తారీకున, మహా అన్నదాన ప్రసాదం 18వ తేదీన జరగనున్నట్లు ఆలయ ఉప కమిషనర్ కార్య నిర్వహణ అధికారి శ్రీమతి శోభారాణి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ సామాన్య భక్తులకు , నియోజకవర్గ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శనాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. త్వరలో అమ్మవారి మార్గశిర మాసోత్సవముల నిర్వహణకు సంబంధించిన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అమ్మవారి ఆది నుంచి నడుస్తున్న సాంప్రదాయాలను కొనసాగించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఏఈఓ ఆనంద్ కుమార్, ఈ ఈ రమణ , హరి రాజు , టెంపుల్ ఇన్స్పెక్టర్ నరసింహనాయుడు , సదరణ ఇన్స్టిట్యూట్స్ అధినేత సతీష్ పొన్నం మరియు ఇతర పెద్దలు పాల్గొన్నారు..

## 4వ చిత్ర కళా సంత పోస్టర్ ఆవిష్కరించిన ఎంపీ కేశినేని శివనాథ్



**లక్ష్యం న్యూస్ నవంబర్ 10**

విజయవాడ : రాష్ట్ర కల్చర్ అండ్ క్రియేటివిటీ కమిషన్ విభాగం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో తెలుగు వరల్డ్ ఆర్టిస్ట్స్ ఆర్ట్ సొసైటీ (టి.డబ్ల్యూ.ఎ.ఎ.ఎస్) ఆధ్వర్యంలో జరగబోయే 4వ చిత్రకళా సంత పోస్టర్ ను సోమవారం ఎంపీ కేశినేని శివనాథ్ ఆవిష్కరించారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో ఎంపీ కేశినేని శివనాథ్ ను టి.డబ్ల్యూ.ఎ.ఎ.ఎస్ జనరల్ సెక్రటరీ బాలయోగి తో పాటు సొసైటీ సభ్యులు కలిశారు. చిత్రకళకారులకు ప్రోత్సహంతో పాటు మార్కెట్ కల్పించటానికి చిత్ర కళా సంతను డిసెంబర్ 14 వ తేదీ బందర్ రోడ్ లోని దూరదర్శన్ అండ్ టీటీడీ కళ్యాణ మండపం రోడ్డులో నిర్వహిస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ కు తెలిపారు. సామాన్యుల ఇంటిలో కూడా ఒక పెయింటింగ్ వుండాలనే ధ్యేయంతో చిత్ర కళకారులు తక్కువ ధరలకే పెయింటింగ్స్ ను అమ్మకానికి పెడుతున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో టి.డబ్ల్యూ.ఎ.ఎ.ఎస్ ఉపాధ్యక్షులు టి.వెంకట రావు, ఎ.రాము, జాయింట్ సెక్రటరీ మురళీ కృష్ణ, కన్వీనర్ మీనాక్షి, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజ%జ%య్ వర్మ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మధురవాడ కు ల్యాండ్ మార్క్ గా చంద్రంపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జి

– ఆర్నెల్ల లో అందుబాటులోకి తీసుకురావాలన్న భీమిలి ఎమ్మెల్యే గంటా లి

**మధురవాడ, లక్ష్యం న్యూస్ నవంబర్ 10**





మధురవాడ ప్రాంతానికి ల్యాండ్ మార్క్ అయ్యేలా చంద్రంపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జిని అధునాతనమైన డిజైన్ తో నిర్మించి.. ఆర్నెల్ల లో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. రూ. 3.23 కోట్లతో ప్రతిపాదించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రంపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జి మధురవాడ ప్రజల చిరకాల వాంఛని, దురదృష్టవశాత్తు నేషనల్ హైవే, మెట్రో విభాగాల నుంచి అభ్యంతరాలు రావడంతో కొంత ఆల్యమైందన్నారు. ఈ అభ్యంతరాల కారణంగానే స్వచ్ఛందంగా బ్రిడ్జి నిర్మాణానికి ముందుకువచ్చిన యాడ్ ఏజెన్సీ యాజమాన్యం వెనక్కి వెళ్లిపోయిందని తెలిపారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి వల్ల మెట్రో ప్రాజెక్టు డిజైన్ కు ఆటంకం ఏర్పడే అవకాశముందని అధికారులు అభ్యంతరం వ్యక్తం చేయగా.. మెట్రో ఎండీ రామకృష్ణారెడ్డికి ఫుట్ ఓవర్ బ్రిడ్జి అవసరాన్ని వివరించి డిజైన్ మార్పునకు ఒప్పించానన్నారు. 4 వేల మంది విద్యార్థులతో రాష్ట్రంలోనే అతి పెద్దదైన చంద్రంపాలెం పాఠశాలకు నిత్యం రద్దీగా ఉండే మెయిన్ రోడ్డు దాటి వచ్చే ప్రయత్నంలో అనేకమంది విద్యార్థులు, సామాన్యులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో ఈ సమస్యకు తెర పడుతుందన్నారు. వర్షం పడితే నీరు నిలిచిపోతున్న చంద్రంపాలెం పాఠశాల క్రీడా మైదానానికి శాశ్వత పరిష్కారం చూపించే దిశగా పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి డిజైన్ల ను ఎమ్మెల్యే గంటా పరిశీలించారు.విశాఖకు మరిన్ని ప్రాజెక్టులుఈనెల 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సులో రూ. 10 లక్షల కోట్ల పరిశ్రమలకు ఒప్పందాలు జరగనున్నాయని.. వాటిలో విశాఖ ప్రాజెక్టులు కూడా ఉన్నాయని గంటా చెప్పారు. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్, సిఫీ, సత్వా వంటి అంతర్జాతీయ సంస్థలు ఏర్పాటు కానుండడంతో విశాఖ రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజన్ కానుందన్నారు. వచ్చే ఏడాది జులైకి భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో రూ. 175 కోట్లతో 7 మాస్టర్ ప్లాన్ రోడ్లను యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు, కార్పొరేటర్లు మొల్లి హేమలత, పిల్లా మంగమ్మ, లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పడు, గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు, నాగోతి సత్యనారాయణ, మామిడి దుర్గారావు, కె.అచ్యుతరావు, గరే గుర్నాథ్, మంగాదేవి, గాడు అప్పలనాయుడు, బోయి రమాదేవి, దొరబాబు, పోతిన ప్రసాద్, లొడగల జానకిరాం తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన ఇంద్రకీలాద్రి





**ఇంద్రకీలాద్రి ,నవంబర్ 10 (లక్ష్యం న్యూస్)**

కార్తి మాసం మూడో కార్తిక సోమవారం అవటంవల్ల భక్తులతో ఇంద్రకీలాద్రి కిటకిటలాడింది. వేకువ జాము నుంచే మల్లేశ్వర స్వామి దేవస్థానానికి పెద్ద సంఖ్యలో భక్తులు క్యూ కట్టారు.కార్తీక సోమవారం పర్వదినాన మల్లేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.భక్తుల కోసం ఆలయ కార్యనిర్వాహన అధికారి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశాడు .కార్తీక సోమవారం నేపథ్యంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు.కార్తీక మూడవ సోమవారం శివాలయంలో వైభవంగా అభిషేకాలుఆలయంలో మెరుగైన ఏర్పాట్లపై భక్తుల సంతృప్తిభక్తులకు తీర్థప్రసాదాలు అందచేసిన అర్చక స్వాములు ఇంద్రకీలాద్రిపై వేంచేసిన మల్లేశ్వర స్వామి వారి ఆలయం ప్రాంగణంలో ఏర్పాట్లు పర్యవేక్షించిన ఈవో శీనా నాయక్ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉంది. పవిత్రమైన కార్తీక సోమవారం పురస్కరించుకుని, శ్రీ స్వామి వారికి వేకువజాము నుంచి విశేష అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ అభిషేకాలలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో దుర్గగుడి ఈవో శీనా నాయక్ మాట్లాడి ఏర్పాట్లు ఏ విధంగా ఉన్నాయని స్వయంగా అడిగి తెలుసుకున్నారు గతంతో పోలిస్తే ఇక్కడ చేసిన ఏర్పాట్లు చాలా బాగున్నాయని తెలంగాణ ప్రాంతం నుంచి వచ్చిన భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు



శివనామస్మరణతో మార్మోగిన మల్లేశ్వర స్వామి వారి ఆలయం. కార్తీక సోమవారం సందర్భంగా ఇంద్రకలాద్రిపై వేంచేసిన మల్లేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు ఉదయం నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి శీనా నాయక్ స్వామివారికి చేసిన అభిషేక పూజల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.భక్తులకు కల్పించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.దర్శనం అనంతరం తిరిగి వస్తున్న స వ ం య ం ం లో , కార్యనిర్వహణాధికారి తెలంగాణ రాష్ట్రం, మధిర ప్రాంతం నుండి వచ్చిన భక్తులతో మాట్లాడి వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. భక్తులు మాట్లాడుతూ, "సంప్రదాయం ప్రకారం తాము రాత్రి ఇక్కడే దుర్గా ఆలయంలో బస చేశామని, గత పర్యటనతో పోలిస్తే ప్రస్తుతం మహా మండపం వద్ద స్నానపు గదులు (బాత్‌రూమ్‌లు), పారిశుధ్యం ఇతర సౌకర్యాలు ఎంతో మెరుగయ్యాయని, ప్రస్తుత దేవస్థానం యాజమాన్యం కల్పించిన సదుపాయాలపై తాము సంతృప్తిగా ఉన్నామని" తెలిపారు.


## నూర్ బాషాదూదేకుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ గా నాగుల్ మీరా


**లక్ష్యం న్యూస్ నవంబర్ 10**


నూర్ బాషాదూదేకుల సంక్షేమ కార్పొరేషన్ కు అండగా వుంటాము : ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)కార్పొరేషన్ చైర్మన్ గా కె. నాగుల్ మీరా ప్రమాణాస్వీకారం ముఖ్యఅతిథులుగా ఎంపీ కేశినేని, ఎమ్మెల్యే గద్దె , రాష్ట్ర మైనార్టీ సలహాదారులు ఎమ్.ఎ.షరీఫ్ హాజరుతాడేపల్లి : టిడిపిలో క్రమశిక్షణ గల నాయకుడు , నూర్ బాషాదూదేకుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా ఆధ్వర్యంలో కార్పొరేషన్ ఆర్థికంగా అభివృద్ధి చెందాలి. ఈ సంఘానికి నిధులు కూడా వచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ సలహాదారులు ఎమ్.ఎ. షరీఫ్, నాగుల్ మీరా తో కలిసి సీఎం చంద్రబాబు తో మాట్లాడి కృషి చేస్తామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. నూర్ బాషాదూదేకుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ గా నాగుల్ మీరా ప్రమాణ స్వీకారంతో పాటు ఆ కార్పొరేషన్ కి చెందిన 15 మంది డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం తాడేపల్లిలోని అన్నపూర్ణ కన్వెన్షన్ లో సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ సలహాదారులు ఎమ్.ఎ. షరీఫ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.



## ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటిన తెలుగుతేజం నవమి







హర్యానా లో ట్రిపుల్ జంప్ లో గోల్డ్ మెడల్ వచ్చింది (గతం లో)

గుంటూరు నవంబర్ 10 (లక్ష్యం న్యూస్) చెన్నైలో ఈనెల ఐదు నుండి 9 వరకు జరిగిన ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో తెలుగు తేజం గుంటూరు క్రీడాకారిణి, లాంనవమి మెరిసింది .23 దేశాలు పాల్గొన్న ఈ ఛాంపియన్షిప్ లో హెూరా హెూరీగా పరుగులు సాగించివిశిష్ట స్థానాలను కైవసం చేసుకుంది.ఆహుతుల ప్రశంసలు అందుకుంది. క్రీడాభిమానులను రంజంపజేసింది. లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, జాబలిన్ త్రో క్రీడల్లో పాల్గొని ప్రతిభ నైపుణ్యాన్ని చాటింది. లాంగ్ జంప్ లో5వ స్థానాన్ని, ట్రిపుల్ జంప్ లోఏడువ స్థానాన్ని సాధించి ఉత్తమ క్రీడాకారణి గానిలిచింది. అయితే జావలిన్ త్రో పోటీలకు ఆమె ,ట్రాఫిక్ సమస్యతో ఐదు నిమిషాలు లేటు కావడంతో, పోటీల్లో పాల్గొనే అవకాశం కోల్పోయింది, అయినప్పటికీ తన క్రీడా సత్తాను చాటి రాష్ట్రానికి ,ముఖ్యంగా జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.ఒక్కొక్క క్రీడకు 23 మంది పోటీపడినప్పటికీ లామ్ నవమి మంచి స్థానాలను కైవసం చేసుకోవడం విశేషమైంది. ఆసియా పోటీల్లో రాణించితిరిగివచ్చిన నవమికి, ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ స్వాగతించి, ప్రశంసించింది. భవిష్యత్తులో మరింతగా రాణించాలని ఆకాంక్షించింది.ఇంటర్నేషనల్ అథ్లెటిక్స్ లో కూడా సత్తా చాటుతా...ఆసియా పోటీల్లో రాణించి తిరిగి వచ్చిన నవమి మీడియాతో మాట్లాడారు. వచ్చే ఏడాది జరిగే అంతర్జాతీయ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొని రాణించడం తన కల అని ,ఆ కల సాకారం దిశగా తాను పయనిస్తున్నానని వెల్లడించారు . అందుకు క్రీడ పెద్దలంతా తనకు చేయూతని అందించాలని కోరారు.చిన్నప్పటినుండి క్రీడలపై మక్కువ పెంచుకున్నానని ,ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తల్లిదండ్రుల ప్రోత్సాహం,ఫీజులు కట్టలేని కష్టకాలంలో తన సోదరి ప్రభావతి ఆర్థిక చేయూత తనను ఈ స్థాయికి తీసుకు వచ్చిందని ఆమె ప్రకటించింది. వారికి కృతజ్ఞతలు తెలిపింది. తాను క్రీడలతో పాటు ఇతరత్రా వ్యాపారాలు నిర్వహించినప్పటికీ, సేవే పరమార్ధంగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించింది. నగరంపాలెంలోఅభాగ్యులు, అనాథలకు, నిలువ నీడ లేని వారికి, నిలువ గూడు లేని వారికి తనవంతుగా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వెల్లడించింది. తాను చిన్నప్పుడు . తనలాగా మరెవరూ ఇబ్బంది పడకూడదు అనే లక్ష్యంతో పేద విద్యార్థులకు,ఉచితంగా పుస్తక సామాగ్రి అందిస్తుంది. అలాగే వృద్ధులకు, మహిళలకు తన వంతు ఉపాధిపరమైన శిక్షణ , సహకారం అందిస్తుంది.ఇంటర్నేషనల్ అథ్లెటిక్స్, సమాజసేవే లక్ష్యంగా పయనిస్తున్న తనకు అందరి సహకారం ముఖ్యంగా, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు క్రీడా సంఘాల ప్రతినిధులుఅన్ని విధాల తనకు ప్రోత్సాహాన్ని అందించాలని నవమి ఆకాంక్షించింది.

# వైకాపా ఎంపీపీ పై నెగ్గిన అవిశ్వాసం



**పెదకాకాని, నవంబర్ 9. లక్ష్యం న్యూస్ :** మండల కేంద్రమైన పెదకాకానిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సోమవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ మాట్లాడుతూ టిడిపి, వైసిపి లో ఉన్న ఎంపీటీసీలు కలిసి పెదకాకాని ఎంపీపీ పనితీరు నియంత్రత్వ ధోరణులకు వ్యతిరేకంగా అ విశ్వాసం తీర్మానానికి ఓటు వేయటం జరిగింది అని అన్నారు.గత ప్రభుత్వం ఎమ్మెల్యే రోశయ్యను అడ్డుపెట్టుకొని ఎంపీపీ అనేక అరాచకాలు చేశారు అని. ప్రభుత్వ పథకాల్లో అవినీతి పాల్పడ్డాడు అని తెలిపారు. వైయస్సార్ జలకళలో బోర్లు వేసే టెండర్ ఓ గుత్తేదారుకు వచ్చిన సమయంలో తనకు కమిషన్ ఇవ్వాలని బెదిరించాడు. దీంతో ఆ గుత్తేదారు ఆ టెండర్ ని వదిలేసుకున్నారు. ఆ సమయంలో ఉప్పలపాడుకు చెందిన వైకాపా నాయకుడు భార్య పేరు మీద ఓ కంపెనీ సృష్టించి ఈ బోర్లను వేసి టెండర్ను చేజించుకుని అవినీతికి పాల్పడ్డాడు అని అన్నారు. అనుమర్లపూడి గ్రామంలో 40 ఏళ్లుగా దళితులకు అక్కడి పదిమందికి భూమి వివాదం నడుస్తోందిఅని ఎంపీపీ వారిని బెదిరించి కోర్టులో ఉన్న కేసులను ఉపసంహరించుకునేలా చేశాడు. ప్రభుత్వ భూములకు సంబంధించి జీవో విడుదలైన వెంటనే ఎమ్మెల్యే బినామీ దారుల పేర్లపై ఆ భూములను రిజిస్ట్రేషన్ చేయించాడు అని తెలిపారు. ప్రస్తుతం వైకాపా నేత మసలి కన్నీరు కార్చడం దారుణం అన్నారు. గత పంచాయతీ ఎన్నికల్లో గ్రామానికి చెందిన గౌడ వ్యక్తి పది ఓట్ల తేడాతో గెలిచారు. కరెంటు తీయించి తనకు అనుకూలమైన వ్యక్తికి రెండు ఓట్ల మెజార్టీ వచ్చినట్లు ప్రకటన విడుదల చేయించాడు అని తెలిపారు. అప్పుడు బీసీకి అన్యాయం చేయలేదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు.అనుమర్లపూడి గ్రామం ప్రభుత్వ చెరువులో క్వారీ పరిశీలనకు వెళ్తుంటే దాడులు చేయించాడు అని అన్నారు.రెవెన్యూ అధికారులను బెదిరించి ఆ గ్రామంలో వేరొకరు భూమిని తన కుమార్తె పేరుపై ప్రభుత్వ రికార్డ్ లో ఎక్కించుకున్నాడు. వైకాపా ఐదేళ్ల కాలంలో అనేక దౌర్జన్యాలు దోపిడీలకు ఎంపీపీ శ్రీనివాసరావు కారకుడు అయ్యాడు అని . బడుగు బలహీన వర్గాల గురించి వైకాపా నాయక మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది అన్నారు.ఇటీవల పెదకాకాని యువజన నగర్ లో కమ్యూనిటీ హాల్ శంకుస్థాపనలో వైకాపా సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపీటీసీలు వచ్చి కొబ్బరికాయ కొట్టిన తాము అడ్డు చెప్పలేదు దీంతోపాటు పెదకాకాని రోడ్డు విస్తరణ పనులకు సంబంధించిన శిలాఫలకం ప్రారంభత్సవంలో పెదకాకాని గ్రామం సర్పంచి జడ్పిటిసి వచ్చి కొబ్బరికాయ కొట్టిన స్వాగతించాము.ఇది కదా బడుగు బలమైన వర్గాలపై తెలుగుదేశంకున్న ప్రేమ అని ఆయన స్పష్టం చేశారు. ఎంపీపీ కు వ్యతిరేకంగా జరిగిన అవిశ్వాస తీర్మానం ఆమోదం లభించడం సంతోషంగా ఉంది అన్నారు.ఇది ధర్మం గెలిచిన రోజుగా తాను భావిస్తున్నట్టు చెప్పారు. వైకాపా హాయంలో డివిసి ఆసుపత్రిని అప్పటి నాయకులు లాక్కోవాలని చూసిన తను కోర్టుకు వెళ్లి రక్షించుకున్నట్లు చెప్పారు. త్వరలో డివిసి ఆసుపత్రిని వైద్య కళాశాలగా మార్చటానికి శ్రమిస్తున్నానని చెప్పారు. పెదకాకాని ఎంపీపీ పదవి బీసీ యాదవులకు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. త్వరలో జరిగే సార్వత్రిక స్థానిక ఎన్నికలకు తమ సిద్ధంగా ఉన్నానని పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి మొహమ్మద్ మోసిన్, పొన్నూరు యార్డు వైస్ చైర్మన్ తాళ్ళ శ్రీనివాసరావు,కొప్పురావూరు పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# కారణం చెప్పకుండా అరెస్టు చేయరాదు.

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు



**లక్ష్యం న్యూస్ నవంబర్ 10**
**అడ్వకేట్ కురగంటి.రాంబాబు**

నందిగామ: ఏ నేరం కింద అరెస్టు చేసిన కారణం తెలపాల్సిందే. దేశవ్యాప్తంగా పోలీసులు ఇకపై కారణం చెప్పకుండా అరెస్టు చేయరాదు. అరెస్టు చేసిన వెంటనే లేదా రిమాండ్ కు రెండు గంటల లోపే ఎందుకు అరెస్టు చేశారు అనే విషయాన్ని రాతపూర్వకంగా అది నిందితుడికి అర్థమయ్యే భాషలోనే తెలియజేయాల్సిందే అని భారత సర్వోన్నత న్యాయస్థానం చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది. రిమాండ్ కు రెండు గంటలు ముందు గడువుఅరెస్టు సమయంలో కారణం ఇవ్వలేని పరిస్థితుల్లో కూడా రిమాండ్ కు కనీసం రెండు గంటల ముందు రాతపూర్వకంగా తెలియజేయాల్సిందే లేకపోతే ఆ అరెస్టు ,రిమాండ్ రెండు చట్ట విరుద్ధంగా పరిగణించబడతాయని సుప్రీంకోర్టు హెచ్చరించింది.ఖితపూర్వక కారణం తప్పనిసరి ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసిహ్లో తో కూడిన ధర్మాసనం ఈ తీర్పు ఇచ్చింది. ధర్మాసనం స్పష్టంగా చెప్పింది ఎలాంటి నేరం కింద అరెస్ట్ చేసినా సరే ఎలాంటి మినహాయింపులు లేకుండా నిందితుడికి అర్థమయ్యే భాషలో రాతపూర్వక కారణం ఇవ్వాలి .రాజ్యాంగంలోని అధికరణం 22 (1) ప్రకారం అరెస్టు చేసిన వ్యక్తికి సాధ్యమైనంత త్వరగా అరెస్టుకు కారణాలు తెలియజేయాలని పేర్కొంది. సుప్రీంకోర్టు ఈ తీర్పుతో ఆ హామీని మరింత బలపరిచింది.%దీవీఔ% హిట్ అండ్ రన్ కేసు నుంచి తీర్పు ఈ తీర్పు 2024లో ముంబైలో జరిగిన బిఎండబ్ల్యూ హిట్ అండ్ రన్ కేసులో నిందితుడు మిహిర్ రాజేష్ షా దాఖలు చేసిన ఆపిల్ పై వెలువడింది.షా తన అరెస్టుకు కారణం రాతపూర్వకంగా ఇవ్వలేదని సవాలు చేశారు. దీంతో సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా వర్తించే ఈ చారిత్రిక తీర్పును ప్రకటించింది. అమలుకు ఆదేశాలు సుప్రీంకోర్టు ఈ తీర్పు ప్రతులను అన్ని హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్లకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిలకు పంపాలని ఆదేశించింది. ఇకపై ఎవరిని కారణం చెప్పకుండా పోలీసులు అరెస్టు చేయలేరు రాతపూర్వకంగా కారణం చెప్పకపోతే అరెస్టు చట్టబద్ధం కాదు పౌరుల స్వేచ్ఛను కాపాడే దిశగా ఇది సుప్రీంకోర్టు మైలురాయి తీర్పు.

# ఏటూరు గ్రామంలో సిద్ధి బుద్ధి వినాయక స్వామి ఆలయంలో ధ్వజస్తంభ మహోత్సవానికి విప్ తంగిరాల సౌమ్య



చందర్లపాడు మండలం ఏటూరు గ్రామంలో సోమవారం నాడు ఘనంగా నిర్వహించిన సిద్ధి బుద్ధి వినాయక స్వామి ధ్వజస్తంభ మహోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ා “గ్రామ దేవాలయాలు గ్రామాల ఆధ్యాత్మిక శక్తికి ప్రతీకలు. భక్తుల అంకితభావం వల్లే ఇలాంటి మహోత్సవాలు విజయవంతంగా జరుగుతున్నాయి” అని పేర్కొన్నారు. ఆమె గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,దేవాలయ అభివృద్ధికి అవసరమైన సహాయం అందించేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ,దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మరికవలస గ్రామంలో పేకాట శిబిరంపై పీఎం పాలెం పోలీసుల మెరుపు దాడి నలుగురు అరెస్ట్, రూ.25,100/- నగదు స్వాధీనం



మధురవాడ, లక్ష్యం న్యూస్ నవంబర్ 10 పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో భాగంగా సీఐ జి. బాలకృష్ణ ఆధ్వర్యంలో, ఎస్.ఐ. కె. భాస్కరరావు ,స్టాఫ్ ,కలిసి మరికవలస ప్రాంతంలోని మామిడి తోటలో పేకాట శిబిరంపై మెరుపు దాడి నిర్వహించారు.పక్కా సమాచారంతో ఈ దాడిని నిర్వహించిన పోలీసులు, పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.25,100/- (ఇరవై ఐదు వేల నూరు రూపాయలు) నగదును స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు అయిన పేకాటరాయులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు సీఐ జి. బాలకృష్ణ తెలిపారు. సీఐ బాలకృష్ణ మాట్లాడుతూ చట్ట విరుద్ధమైన కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని పేకాట ఇతర కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని భవిష్యత్తులో కూడా ఇలాంటివి జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు

# ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంలో భాగంగా ఆర్కా సోలార్ పవర్ రూఫ్ టాప్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



జగ్గయ్యపేట పట్టణంలోని సత్యనారాయణపురం సాయిబాబా గుడి ఎదురుగా పట్టణానికి చెందిన గోపు కిరణ్ కుమార్ ఏర్పాటు చేసిన ఆర్కా సోలార్ పవర్ రూఫ్ టాప్ ప్లాంట్ ను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఘనంగా ప్రారంభించారుఈ ప్లాంట్‌ను భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు ప్రవేశపెట్టిన “ప్రధానమంత్రి సూర్య ఘర్ %-% ఉచిత విద్యుత్ పథకం”లో భాగంగా ఏర్పాటు చేయడం విశేషం. ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా వేగవంతంగా అమలు చేస్తున్నారు.సౌరశక్తి అనేది ఎప్పటికీ తరగని సహజ వనరు. ఇది శిలాజ ఇంధనాలపై ఆధారాన్ని తగ్గించడమే కాకుండా పర్యావరణాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది” అని అన్నారు.సౌర విద్యుత్ ఉత్పత్తి సమయంలో హానికరమైన వాయువులు లేదా నీటి కాలుష్యం ఉత్పత్తి కాకపోవడం వలన వాతావరణ మార్పులను నియంత్రించడంలో ఇది సహాయపడుతుందని వివరించారు.ఇళ్లపై లేదా వ్యాపార సంస్థలపై సోలార్ ప్యానెల్స్ అమర్చుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గించుకోవచ్చు. స్థానిక వనరుల వినియోగం ద్వారా దేశ శక్తి భద్రత బలపడుతుంది,” అని తెలిపారు.అలాగే నెట్ మీటరింగ్ వంటి ప్రభుత్వ ప్రోత్సాహకాల ద్వారా ప్రజలు తాము ఉత్పత్తి చేసిన అదనపు విద్యుత్తును విక్రయించి ఆదాయాన్ని పొందవచ్చుని, సోలార్ వ్యవస్థలకు నిర్వహణ ఖర్చులు తక్కువగా ఉంటాయని చెప్పారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి నాయకత్వంలో భారత్ పునరుత్పాదక శక్తి రంగంలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలుస్తోంది. అదే దారిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సౌరశక్తి వినియోగంలో ఆదర్శంగా నిలుస్తోంది,” అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.భవిష్యత్తులో సాంప్రదాయ ఇంధన వనరులు తగ్గిపోతున్న నేపథ్యంలో సౌరశక్తి ఒక శాశ్వత, సమర్థవంతమైన మరియు పర్యావరణహిత పరిష్కారంగా నిలుస్తుంది” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీరాం సాయి ప్రసాద్ , శ్రీరాం చిన్నబాబు ,నూకల కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.



# శాఖ గ్రంథాలయంలో సి పి బ్రౌన్ జయంతి కార్యక్రమం

**చిలకలూరిపేటనవంబర్ 10లక్ష్యం న్యూస్**



పట్టణంలోని జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ సొసైటీ (గార్డ్స్) మరియు గ్రంధాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో తెలుగు సాహిత్యానికి విశేష సేవ చేసిన ఆంగ్లేయుడు సి.పి. బ్రౌన్ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీ విమర్శకులు డా.పీవీ సుబ్బారావు పాల్గొని మాట్లాడారు. సిపి బ్రౌన్ తెలుగు సాహిత్యానికి చేసిన సేవ గురించి వివరించారు. సిపి బ్రౌన్ లేకుంటే మను చరిత్ర, వసుచరిత్ర వంటి గొప్ప ప్రబంధాలు వెలుగు చూసేవి కాదన్నారు. మరో అతిథి జనవిజ్ఞానవేదిక డివిజన్ ప్రధాన కార్యదర్శి బి.అజయ్ బాబు మాట్లాడుతూ తాళ పత్రాలలో ఉన్న తెలుగు సాహిత్యాన్ని వెలికితీసి శుద్ధ ప్రతులు రాయించి భద్రపరిచిన గొప్ప సాహితీ సేవకుడు బ్రౌన్ దొర అని కొనియాడారు. వేలాది వేమన పద్యాలు సేకరించి మనకందించిన మహనీయుడు బ్రౌన్ అన్నారు. ఈ కార్యక్రమంలో గార్డ్స్ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, వైయంసియే అధ్యక్షులు చుక్క విన్సెంట్ పాల్, టి.ప్రతాపరెడ్డి, దార్ల బుజ్జిబాబు, షేక్ లాలూ దాదాసాహెబ్ సేవా సమితి అధ్యక్షులు షేక్ సిద్ధాంతి కరిముల్లా గ్రంధాలయ అధికారి డి. వీర్రాజు ,సిబ్బంది పాల్గొన్నారు.?

# కలెక్టర్ రేట్ లో ప్రజా ఫిర్యాదులు స్వీకరణ





**గుంటూరు నవంబర్ 10 (లక్ష్యం న్యూస్)** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఆయా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని బాధితులకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు తమ తమ సమస్యలను మీడియాకు విన్నవించారు. పెదకాకాని మండలం వెనిగళ్ళలో ఇటీవల రెండు రోజులపాటు జరిగిన స్పోర్ట్స్ మీట్స్ లో, స్థానిక ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ప్రవర్తించిన తీరుపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసి ఉన్నతాధికారులకు, డీఈఓ కు వినతి పత్రం అందించారు .స్పోర్ట్స్ మీట్లో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు వివాదం చేశారని, అలాగే నిర్వహణ తీరుపై ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ గోపి నిరంకుశంగా, ఏకపక్షంగా వ్యవహరించి నిబంధనలను అతిక్రమించాడని ఫిర్యాదు చేశారు. స్థానికంగా విద్యార్థుల తల్లిదండ్రులకు, స్థానిక సర్పంచుకు ఏ విషయం చెప్పకుండా ఏకపక్షంగా స్పోర్ట్స్ నిర్వహించి వివాదానికి కారణమైన గోపి పై కఠిన చర్యలు తీసుకొని మరల పునరావృతం కాకుండా చూడాలని వెనిగళ్ళ గ్రామ విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. అలాగే వేజండ్ల కు చెందిన దావీదు అనే వ్యక్తి, తాను మూడు నెలలపాటు పనులు కోసం వెళ్లి వస్తే పింఛన్ తొలగించారని, పునరుద్ధరించాలని కోరారు. సిఐటియు సెకండ్ ఏఎన్ఎంలు, తమకు న్యాయం చేయాలని,ఉద్యోగ విరమణ వయోపరిమితి పెంచాలని కోరారు.

# హైదరాబాద్‌లో సౌత్ ఇండియా లార్జెస్ట్ CSR సమ్మిట్ - 2వ ఎడిషన్ ఘనంగా జరుగనుంది

## - రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబుకి ఆహ్వానం

నరసరావుపేట నవంబర్ 10 (లక్ష్యం న్యూస్)::
నవంబర్ 12, 2025 (బుధవారం) దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (%జూ=%) సదస్సు అయిన సౌత్ ఇండియా లార్జెస్ట్ %జూ=% సమ్మిట్ – 2వ ఎడిషన్ హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 7:00 గంటల వరకు జరగనుంది. ఈ సమ్మిట్‌లో 1,500 మందికి పైగా ప్రముఖ కార్పొరేట్ లీడర్లు, %జూ=% నిపుణులు, పాలసీ నిర్ణేతలు, ఎన్జీవో లు మరియు సోషల్ ఎంటర్‌ప్రెన్యూర్లు




పాల్గొననున్నారు. సస్టైనబుల్ డెవలప్‌మెంట్, సోషల్ ఇన్నోవేషన్, కాలాబొరేటివ్ పార్ట్‌నర్‌షిప్‌లు మరియు ఇన్‌క్లూసివ్ గ్రోత్ వంటి థీమ్‌లపై చర్చలు జరుగనున్నాయి. ఇన్నోవేటివ్ సిఎస్ఆర్ ప్రాజెక్టుల షోకేస్, బెస్ట్ ప్రాక్టీసెస్ షేరింగ్ మరియు నెట్‌వర్కింగ్ అవకాశాలు ఈ కార్యక్రమాన్ని మరింత ఆకర్షణీయంగా చేస్తున్నాయి. ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొననున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆయనకు అధికారిక ఆహ్వానం అందింది. ఏపీ ప్రభుత్వ ప్రతినిధిగా ఆయన ఈ సమ్మిట్‌లో పాల్గొనడం ద్వారా రెండు రాష్ట్రాల మధ్య %జూ=% రంగంలో సహకారం మరింత బలోపేతం కానుంది. గతంలో ఆగస్టు నెలలో నవంబర్ 8వ తేదీగా ప్రకటించిన ఈ కార్యక్రమం తాజాగా నవంబర్ 12కి మార్చబడింది.

# మార్టిన్ లూథర్ 542వ జయంతి వేడుకలు.



చిలకలూరిపేట నవంబర్ 10 లక్ష్యం న్యూస్: పట్టణంలోని మార్టిన్ లూథర్ విగ్రహ సెంటర్లో వున్న మార్టిన్ లూథర్ విగ్రహం వద్ద మత సంస్కరణ సంస్కర్త మార్టిన్ లూథర్ 542వ జయంతి కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. పాస్టర్ రెవరెండ్ నల్లపు మరియదాసు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్లు లూథరన్ సంఘస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మరియదాసు మాట్లాడుతూ చీకటిలో వున్న క్రైస్తవ సమాజానికి బైబిల్ లోని వాక్యాల ద్వారా వెలుగు చూపిన దిక్సూచి మార్టిన్ లూదర్ అన్నారు. ఆనాటి క్యాథలిక్ మతాన్ని ధిక్కరించి ప్రొటెస్టెంట్ మత ఆవిర్భావానికి బాటలు వేసిన గొప్ప దైవభక్తుడు లూథర్ అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ లో ఎక్కడ లేని విధంగా చిలకలూరిపేటలో ప్రజా సమూహాల మధ్యలో ఆయన విగ్రహం ఏర్పాటు చేసినట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ దేవకుమార్, రెవరెండ్ యేసురత్నం, రెవరెండ్ రాజేష్ కుమార్, రెవరెండ్ మోహనరావు, రాజశేఖర్, రిచర్డ్స్, ధయరత్నం, బుచ్చయ్య , న్యాయవాదులు చిట్టిబాబు, వెంకయ్య, తదితరులు వున్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అన్నా క్యాంటీన్ ప్రారంభం






## ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట నవంబర్ 10 (లక్ష్యం న్యూస్)::నరసరావుపేట లోని పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లా వ్యాప్తంగా వచ్చే ఫిర్యాదుదారుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్ల ప్రారంభించారు. నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అన్నా క్యాంటీన్‌లు పేద ప్రజల నుంచి అపూర్వ ఆదరణ పొందుతున్నాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదుదారులకు ఈ క్యాంటీన్ మరింత సౌకర్యవంతంగా ఉపయోగపడుతుంది. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తాం” అని తెలిపారు. కలెక్టర్ కృత్తిక శుక్లా మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ ద్వారా నాణ్యమైన భోజనం అందుబాటు ధరలో అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# మంగళగిరి గుంటూరు చానల్ కాలువలో యువకుడు గల్లంతు

**మంగళగిరి నవంబర్ 10 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి కాలనీ సమీపంలో గల గుంటూరు ఛానల్ కాలవలో స్నానం ఆచరించేందుకు భవాని మాల వేసుకుని ఉన్నటువంటి తాడేపల్లి కి చెందిన ఇరువురు కలిసి వెళ్ళగా గట్టుపై అదుపుతప్పి కాలువలో పడినట్లు సమాచారం కాలవ సమీపంలోని ఓ అపార్ట్మెంట్ పనికి వచ్చినట్లు సమాచారం రక్షించేందుకు అతనితో స్నానం ఆచరించడానికి వెళ్లిన స్నేహితుడు కాపాడేందుకు ప్రయత్నించగా తనతోపాటు అతను కూడా లోపలికి వెళ్లి మునిగిపోయే పరిస్థితి ఏర్పడడంతో చేసేదిలేక తన స్నేహితుడిని వదులుకొని బయటికి వచ్చిన భవాని కాలువపారుదల ఎక్కువగా ఉండటం తో అందులో భాగంగా కాలవ మొత్తం గుర్రపు డెక్క ఎక్కువగా ఉండటంతో స్నేహితుని కాపాడలేకపోయాను ఘటన స్థలానికి చేరుకున్న పట్టణ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టిన ఫైర్ అధికారులు వెంకట్ రెడ్డి మరియు వారి సిబ్బంది ఎన్డీఆర్ఎఫ్ బృందం గల్లంతైన వ్యక్తికి 22 సంవత్సరాలు తల్లిదండ్రులు లేకపోవడంతో వారి బంధువుల వద్ద సిమెంటు పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు



# బాపట్లలో సినిమా తీస్తున్నా : సినీదర్శకుడు దిలీప్ రాజా

**బాపట్ల,నవంబర్10(లక్ష్యంన్యూస్)**
బాపట్లలో నూతన సినిమా షూటింగ్ చేస్తున్నట్టుగా సినీదర్శకుడు దిలీప్ రాజా చెప్పారు.సినిమా చిత్రీకరణ నిమిత్తం సోమవారం ఆయన నిర్మాత పవన్ కుమార్ తో కలసి బాపట్ల, సూర్యలంక తదితర లోకేషన్లలో పర్యటించారు.అనంతర%శీ% దర్శకుడు దిలీప్ రాజా మీడియాకు వివరాలను తెలిపారు.సూర్యలంక సముద్రతీరాన్ని తనసినిమాలో ఆంధ్రాగోవగా ప్రేక్షకులు చూడగలరనే ధీమాను ఆయన వ్యక్త%శీ% చేశారు.ఆంధ్ర ప్రదేశ్ లో సినిమా చిత్రీకరణకు కావాల్సిన అందమైన లోకేషన్లు పూర్తిస్థాయిలో ఉన్నాయని దిలీప్ రాజా వివరించారు .నిర్మాత పవన్ కుమార్ మాట్లాడుతూ సినిమాని పూర్తిగా పాటలతోసహా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే చితీకరిస్థామన్నారు.త్వరలో నటీనటులు,సాంకేతిక నిపుణుల వివరాలను ప్రకటిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమ%శీ%లో నటుడు మిలటరీ ప్రసాద్ పాల్గొన్నారు.



# మంగళగిరి లో నిలిచిన రేషన్ సరఫరా రేషన్ దుకాణం కు తాళాలు వేసి దర్శనమిస్తున్న వైనం




మంగళగిరి నవంబర్ 10 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి) గుంటూరు తూర్పు కి చెందిన సి ఎస్ డిటి భాస్కర్ రావు తాళాలు వేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది??...తాళాలు వేసి మిషన్ తీసుకువెళ్లే పరిస్థితి ఎందుకు ఏర్పడింది?ఒకవేళ తాళాలు వేయవలసిన పరిస్థితి ఏర్పడితే ఉన్నతాధికారులు ఆ తాళానికి సీలు వేయకుండా ఎందుకు వదిలేశారు.?అసలు ఈ 75 నెంబర్ దుకాణం కు ఏమైంది ఏం జరుగుతుంది నిజాలు తెలియాల్సి ఉందిలిరేషన్ దుకాణ యజమాని తండ్రి వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన వారిని అందుకే ఇటువంటి ధోరణికి పాల్పడుతున్నారని గుసగుసలాడుతున్న స్థానిక మహిళలు... నిజా నిజాలు చర్యలు తీసుకోవలసిన అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు.నా లావాదేవీలు అన్ని సక్రమంగా ఉన్నప్పటికీ సిక్స్ ఏ కేసు నమోదు చేయాలి అంటూ ఏకద్వారనిలో మాట్లాడుతున్నారని తెలిపిన డీలర్మంగళగిరి నియోజకవర్గంలోని నవులూరు గ్రామంలో జాతీయ ఉత్పత్తి ప్రజాపంపిణీ పథకం కింద చౌకధరల దుకాణం 75 నెంబర్ షాపుకు తాళాలు వేసి ఏడు రోజులుగా నిలిచిపోయిన రేషన్ సరఫరా...ఇదేమిటి అని ప్రశ్నించగా గుంటూరు కి చెందిన సి ఎస్ డిటి భాస్కర్ రావు తాళాలు వేసి మిషన్ తీసుకెళ్లినట్లు సమాచారం రేషన్ తీసుకునేందుకు ప్రజలు గత వారం రోజులుగా రోజు వారి వారి పనులను మానుకొని రేషన్ తీసుకునేందుకు వస్తున్నప్పటికీ తాళం వేసిన తలుపులు దర్శనం ఇవ్వడంతో నిరాశతో వెను తిరిగి వెళ్ళిపోతున్నారు.అసలు తాళాలు ఎందుకు వేశారు మాకు రేషన్ అందించండి అంటూ నవులూరు గ్రామ ప్రజలు కోరుతున్నారు

# కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా విన్నకోట శ్రీనివాసరావు


## నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపిన విన్నకోట

మంగళగిరి నవంబరు 10 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా తెలుగుదేశం పార్టీ నాయకులు విన్నకోట శ్రీనివాసరావు ను నియమించారు. సోమవారం సాయంత్రం విడుదలైన నామినేటెడ్ పదవుల జాబితాలో విన్నకోట శ్రీనివాసరావు కు పేరును ఖరారు చేస్తూ, ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా విన్నకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పదవిని కేటాయించిన రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కాపు సామాజిక వర్గం అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# కండ్లకుంటలో పోలేరమ్మ అమ్మవారి కార్తీక వన సమారాధనకు ఆహ్వానం, జోరుగా ఏర్పాట్లు...

నకరికల్లు,నవంబర్ 10(లక్ష్యం న్యూస్): నకరికల్లు మండలం కండ్లకుంట గ్రామంలోని పోలేరమ్మ అమ్మవారి దేవస్థానంలో నవంబర్ 16వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కార్తీక వన సమారాధన మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. భక్తి శ్రద్ధలతో జరగనున్న ఈ వేడుకకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకానున్నారు.ప్రతి ఆదివారం అమ్మవారి దర్శనార్థం భక్తులు తరలివస్తుండగా, ఆలయ ప్రాంగణం భక్తి భావంతో కళకళలాడుతోంది. విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తున్న ఈ ఆలయం భక్తుల సమాగమంతో ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ మహోత్సవానికి కండ్లకుంట గ్రామ ప్రజలు అందరినీ ఆహ్వానిస్తున్నారు.






# అప్పుల బాధతో కౌలు రైతు మృతి



**యడ్లపాడు నవంబర్ 10 లక్ష్యం న్యూస్**
మండలంలోని పుట్టకోటగ్రామానికి చెందిన చింతకాయల వెంకటరావు(72) 2 ఎకరాల పొలం కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తూ, 11 లక్షల వరకు అప్పులు చేసి, చేసిన అప్పులు తీర్చలేక, పంటకు సరైన దిగుబడి రాకపోవడంతో నష్టాలు వాటిల్లడంతో మానసిక ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో, 7 వ తేదీ మధ్యాహ్నం 1:00 గంటల సమయంలో పుట్ట కోట గ్రామ శివారులో ఆంజనేయ స్వామి గుడి వెనుక పక్కన పురుగుల మందు తాగినట్లు తన చిన్న కుమారుడు లక్ష్మీనారాయణ కు ఫోన్ ద్వారా తెలిపారు.
విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను గుంటూరులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం ఆయనను గుంటూరు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి తరలించారు. అయితే, చికిత్స పొందుతూ 8వ తేదీ ఆయన మృతి చెందారని ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపారు.మృతుని కుమారుడు చింతకాయల గోపీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపారు.

# ఏ పి డ్యూ జే ఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షుడుగా కూరేటి శ్రీనివాసరావు



చెరుకుపల్లి, నవంబర్ 10 ( లక్ష్యం న్యూస్):-
ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ బాపట్ల జిల్లా అధ్యక్షుడుగా చెరుకుపల్లి కి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కూరేటి శ్రీనివాసరావు ఎంపికయ్యారు. ఆదివారం గుంటూరు పెంక్షనర్స్ భవన్ లో ఏ పీ డ్యూ జే ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంస్థ నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా బాపట్ల జిల్లా అధ్యక్షుడుగా కూరేటి శ్రీనివాసరావుని ఎన్నుకున్నారు. ఇప్పటి వరకు అధ్యక్షుడుగా కొనసాగిన భట్టిప్రోలుకు చెందిన యర్రంశెట్టి వేణుగోపాలరావుని రాష్ట్ర కార్యవర్గంలో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీనివాసరావు సోమవారం మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తన శాయశక్తులా కృషి చేస్తానని, నాపై ఉంచి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ యూనియన్ బలోపేతం చేసేందుకు సహ జర్నలిస్ట్ లందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానన్నారు. అలాగే తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు రామకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు.

# సోమవారము వివిధ సేవా రుసుములు ద్వారా 8.5 లక్షలు ఆదాయము


## :- ఉపకమిషనర్ గోగినేని లీలా కుమార్



**పెదకాకాని, నవంబర్ 10, లక్ష్యం న్యూస్ :**
కార్తీకమాసము మూడో సోమవారం సందర్భంగా పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో వేకువజామున నుండే భక్తులు యజ్ఞాలబావి వద్ద కార్తీక పుణ్య స్నానములు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు చేసుకున్నారు. శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు జరిపించుకున్నారు. భక్తులకు ఏ విధమ్కైన అసౌకర్యములు కలుగకుండ ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్యూ ల్కైనులు ద్వారా భక్తులకు స్వామి వారి దర్శనము తర్వితగతిన అయ్యే విధముగా క్యూల్కైనులు నడిపారు. ఆలయ శానిటేషన్ విషయమ్కై ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహించారు. శ్రీ స్వామి వారి అన్నప్రసాదము భక్తులు స్వీకరించారు. క్యూల్కైనులలో భక్తులకు ఉచితముగా పాలు, మజ్జిగ, త్రాగునీరు దేవస్థానము వారు అందించినారు. అన్నప్రసాదమునకు భక్తులు విరివిగా విరాళములు సమర్పించినారు.
ఆలయ ప్రాంగణములో భక్తులు పొంగళ్ళను శ్రీ స్వామి వారికి నివేదించుకొన్నారు. ప్రభలతో ఆలయ ప్రాంగణములో మేళతాళములతో ప్రదక్షణలు చేసి మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. రాహుకేతు పూజలు జరిపించుకున్నారు. పోలీసు, ఫైర్, వ్కైద్య, పంచాయితీ తదితర శాఖలు సేవలు అందించారు. పోలీసుశాఖ వారు శాంతి భద్రతలను పర్యవేక్షించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. సోమవారము వివిధ సేవా రుసుములు, అన్నదాన విరాళములు, ప్రసాద విక్రయము ద్వారా రూ.8,50,000/-లు ఆదాయము వచ్చినదని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు.
సోమవారము శ్రీ స్వామి వారిని దర్శించుకున్న వారిలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గేదెల తుహిన్ కుమార్ దంపతులు, విజయవాడ డిసిపి కెజివి సరిత ఐ.ఎ.యస్, గుంటూరు రెవిన్యూ డివిజినల్ అధికారి శ్రీనివాస్, వివిధశాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# రేషన్ డీలర్ల అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు హసన్ మృతి

**యడ్లపాడునవంబర్ 10లక్ష్యం న్యూస్**



మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు షేక్ హసన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ స్వర్గస్తులైనారు. తెలుగుదేశం పార్టీ నాయకులు హసన్ గృహానికి వెళ్లిపార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబా, గ్రామ పార్టీ అధ్యక్షులు పోపూరి రామారావు, పోపూరి రాఘవయ్య, పోపూరి వెంకట రత్తయ్య,పోపూరి నాగేశ్వరరావు, పారా హరిబాబు, గోనుగుంట్ల హరిబాబు, గోనుగుంట్ల రవి కిరణ్, చెన్నుపాటి శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీనివాసరావు, కాకుమాను చంటి, పార్టీ నాయకులు,రేషన్ డీలర్ల అసోసియేషన్ నాయకులు వెళ్లి హసన్ పార్దివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO